పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం


చెక్కును అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ ఎస్‌ఐఎస్ కాలనీకి చెందిన బత్తుల మల్లారెడ్డి కుటుంబానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.50వేలను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, నాయకులు పబ్బు సత్యానారాయణ పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక


కేటీఆర్‌తో శివకుమార్‌గౌడ్

కుషాయిగూడ: మాజీమంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత పాండాల శివకుమార్‌గౌడ్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా రూ.లక్ష చెక్కును అందజేశారు. మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని నమ్ముకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని చెప్పారన్నారు. గూడూరు మహేష్‌గౌడ్ తదితరులున్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం

ఉప్పల్: ఉప్పల్ ర్యాంకర్ స్కూల్‌లో ఇన్‌వెస్టీచర్స్‌డే విద్యార్థుల కోలాహలాల మధ్య వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవళిక మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రజాసామ్య విలువలను కాపాడుతూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. మండలికి ఎన్నికైన విద్యార్థుల ప్రమాణ స్వీకారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఎన్నికైన విద్యార్థులను చైర్మన్ రామానాయుడు, సీఈఓ సుబ్రహ్మణ్యం అభినందించారు.

ఆభరణాల దుకాణ యజమానులకు అవగాహన

కుషాయిగూడ: కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆభరణాల దుకాణ యాజమనులు, పాన్‌బ్రోకర్స్‌తో భద్రతాచర్యల్లో భాగంగా పోలీసులు అవగాహన కల్పించారు. మంగళవారం ముఖ్యఅతిథిగా ఏసీపీ వెంకట్‌రెడ్డి హాజరై పలు సూచనలు చేశారు. సీసీటీవీ, లాకింగ్‌సిస్టమ్స్ గురించి అవగాహన కల్పించారు. ఎస్సైలు శ్రీనివాస్, సతీష్ తదితరులున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఉప్పల్: ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ బార్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సన్మానం


గీతామూర్తిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మౌలాలి : బీజేపీ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి ఇటీవల బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా అవకాశం కల్పించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఐటీఐ.. ఉపాధికి నెలవు !

నేటి పోటీ ప్రపంచంలో బీటెక్‌లు, ఎంటెక్‌లు బీబీఏలు, ఎంబీఏలు వంటి ఉన్నత డిగ్రీలు చదివినా.. సరైన ఉపాధి అవకాశాలు లభించకపోవడంతో యువత వారి తల్లిదండ్రులు ఉపాధి గ్యారంటీగా ఉన్నా.. ఐటీఐ చదువులపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఏళ్ల క్రితం ఎంతో క్రేజ్ ఉన్నా.. ఐటీఐలు పూర్వ వైభవం సాధించే దిశగా అడుగులు పడుతున్నాయి.
– మేడ్చల్

సాంకేతిక చదువులపై పెరుగుతున్న ఆసక్తి



ఏటీసీ సెంటర్, మేడ్చల్

అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌తో పెరిగిన ఆసక్తి

మూస పద్ధతులకు ప్రభుత్వం ఐటీఐలకు స్వస్తి పలుకుతూ.. 'అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్' (ఏటీసీ)ను ఏర్పాటు చేయడం, ఐటీఐ చదువు డిప్లొమాకు సమానంగా ఉండటం, ఏటీసీ ద్వారా ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఉండటంతో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత పదోతరగతి ఉత్తీర్ణత చెందగానే ఐటీఐపై ఆసక్తి కనబరుస్తున్నారు.

నిరుద్యోగలను తగ్గించడమే లక్ష్యంగా..

కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ ద్వారా ప్రారంభమైన ఐటీఐలు యువతలో నిరుద్యోగం తగ్గించడానికి ఆవిర్భవించాయి. కేవలం పదోతరగతి స్థాయిలో రెండేళ్లు చదివి కార్మిక విభాగంలో ఉద్యోగం సాధించడానికి ఐటీఐలు దోహదపడుతున్నాయి.

అన్నిరకాల విభాగాలకు ట్రేడ్లు..

ఐటీఐలో ఇంజినీరింగ్ కోర్సుల వ్యవధి రెండేళ్లు. నాన్ ఇంజినీరింగ్ కోర్సులు ఏడాది. 6 నెలల కాల పరిమితితో ఉన్నాయి. రెండేళ్ల వ్యవధి తర్వాత అంప్రెంటిస్ పూర్తి చేస్తే ఉద్యోగం కంపెనీలో సులువుగా లభిస్తుంది. ఉద్యోగంతో స్వయం ఉపాధికి అవకాశాలు అధికంగా ఉన్నాయి. కోపా, డిజిల్ మెకానిక్, ఎల్రక్టిషన్, వెల్డర్, ప్లంబర్, ఫిట్టర్, పీపీఓ, టర్నర్ వంటి ఎన్నో కోర్సులు ఉన్నాయి.

◆ ప్రధానంగా కంపెనీలలో పనిచేసే వారికి ఈ కోర్సులు చదివిన వారు అవసరం ఉండటంతో ఐటీఐ చదువులకు గిరాకీ పెరిగెలా చేసింది.

ఐటీఐ నుంచి ఏటీసీ వరకు..

ఐటీఐలలో మిషన్లపై భోధనలు చేయడంతో విద్యార్థులకు కేవలం ప్రాక్టికల్స్‌పై అవగాహన పెరిగి, మిగతా విభాగాల్లో వెనకబడి పోతుండటంతో


ఏటీసీలో నూతన వసతులు

ఉపాధి అవకాశాలు తగ్గాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐటీఐలను అప్‌గ్రేడ్ చేసి వాటిని 'అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్'లుగా మార్చింది .

ఆధునికతతో బోధనలు..

మెకానిజంకు సాంకేతికతను జోడించి ఆధునికతకు అనుగుణంగా బోధనలు చేయడంతో విద్యార్థులు అన్నింట్లో రాటు తేలుతున్నారు. నూతన భవనాలు నిర్మించి, కంప్యూటర్ల ఏర్పాటు, డిజిటల్ క్లాసులు, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. దీనిద్వారా యువతకు సాంకేతికతపై అవగాహన పెరగడం, పూర్తిస్థాయిలో పనులు రావడంతో ఏటీసీ లక్ష్యానికి త్వరలోనే చేరుతుందని అంచనా.

◆ బేసిక్ డిజైన్, రోబోటిక్ ,డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చర్, అడ్వాన్స్ టూల్స్, ఆటోమిషన్ ప్రాసెస్, కంట్రోల్ వంటి నూతన కోర్సులు ఏటీసీల ద్వారా రావడంతో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు..

నగర శివార్లలో ఉన్న మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు అధికంగా ఉన్నాయి. మేడ్చల్, అల్వాల్, శామీర్‌పేట్‌లో ప్రభుత్వ ఐటీఐలు ఉండగా.. నగరంలో మల్లెపల్లి, ముషీరాబాద్‌లలో ప్రభుత్వ ఐటీఐలు ఉండగా.. వందల సీట్లు ఉన్నాయి. కూకట్‌పల్లి, బోయిన్‌పల్లి వంటి ప్రాంతాల్లో ప్రైవేటు ఐటీఐలు అధికంగా ఉన్నాయి

దరఖాస్తు ఇలా..

పదోతరగతి ఉత్తీర్ణత చెందిన యువతీయువకులు 15 నుంచి 40 ఏళ్లున్న వారు ఐటీఐలో చదవడానికి అర్హులు. కాగా ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తు ఫారాలు పొంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఐటీఐలో చదివితే ఉపకార వేతనాలు, ప్రైవేటు ఐటీఐలో చదివితే రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది.

ఉపాధి అవకాశాలు పెరుగుతాయి



ఐటీఐలో చేరి చదవడం వల్ల యువతలో నైపుణ్యం పెరగడంతో పాటు వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. కోర్సులు పూర్తి చేసిన వారికి ఐటీఐల్లో జాబ్‌మేళాలు నిర్వహించి కంపెనీల్లో అంప్రంటిస్‌తో పాటు అక్కడే ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయి. ఏటీసీ వల్ల నైపుణ్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి.
– హనుమానాయక్, మేడ్చల్ ఐటీఐ ప్రిన్సిపాల్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి: వేంకటేశ్వరనగర్‌లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం కాలనీలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. చాలాచోట్ల పాత ఇనుప స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. తాగునీటి సరఫరా తగిన సామర్థ్యంతో రావడం లేదని, పాడైపోయిన పవర్‌బోర్లకు మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సంబంధిత విభాగం అధికారులకు



తగిన చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. మేనేజర్ నవీన్, ఏఈ గోపాల్, స్థానికులు నర్సింహ, సురేందర్, సురేష్, రాజేందర్, అశోక్, నరహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి



బోడుప్పల్: ఇంటి యజమానులు తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని ప్రత్యేకాధికారిణి నాగమణి అన్నారు. మంగళవారం బోడుప్పల్‌లోని 13వ డివిజన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణానికి విఘాతం కలిగించే వ్యర్థాలను చెత్త నుంచి వేరు చేసి అందించాలన్నారు. చెత్త చెదారంతో పాటు పరిసరాల అపరిశుభ్రతతో సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని డివిజన్ల ప్రజలకు తడిచెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నీటినిల్వలు లేకుండా చూసుకుని డెంగీని పారద్రోలేందుకు నడుంబిగిద్దామని పిలుపునిచ్చారు. బోడుప్పల్ కమిషనర్ శైలజ, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

చిన్నారుల పార్కు ప్రారంభం

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ సంతోషికాలనీలో అభివృద్ధి చేసిన చిన్నారుల పార్కును మంగళవారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సొంత నిధులతో ఈ పార్కును అభివృద్ధి చేశారన్నారు. చిన్నారులకు స్వింగ్‌లు, స్లైడ్‌లు, పలు వినోద ఉపకరణాలు, ఆటపరికరాలు అమర్చబడి ఉన్నాయని దీంతో పిల్లలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. కాలనీ అధ్యక్షుడు ప్రసాద్, విజయ్‌కుమార్, ధర్మేష్, మురళీధర్‌రావు, జగదీష్


ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

రావు, నవీన్‌యాదవ్, రాహుల్, మొయినుద్దీన్, శివకుమార్, చంద్రశేఖర్, ఉషారాణి, సునంద, కవిత, పద్మావతి, కాంగ్రెస్ నేతలు శ్రీశైలం, లడ్డు, స్వామి, కొండల్‌రెడ్డి, వెంకటేష్, దేవ, నర్సింగ్, నవీన్ తదితరులున్నారు.

మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వజ్రోత్సవాలు

మల్లాపూర్: వైద్యరంగంలోని ప్రభుత్వ సంస్థలో గత 60 ఏళ్ల నుంచి గుర్తింపుపొందిన ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు వజ్రోత్సవాలు జరుపుకోవడం గర్వంగా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యూసఫ్ అన్నారు. మంగళవారం నాచారం ఈఎస్ఐ వైద్యశాలలో యూనియన్ నగర సమితి అధ్యక్షుడు ఎంఎస్.మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మరే ఇతర కార్మిక సంఘం సాధించని ఘనత తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సాధించిందని కొనియాడారు. అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగులు ఐక్యంగా ముందుకుసాగడం అభినందనీమయన్నారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుకుమార్ తదితరులున్నారు.

నేటి నుంచి 'స్ట్రీట్‌ఫుడ్ ఫెస్టివల్'


త్రిలేశ్వర్, కమిషనర్ పీర్జాదిగూడ

మేడిపల్లి: నేటి నుంచి 25 వరకు బుద్ధానగర్ పార్కు ఆవరణలో ఎస్‌ఎచ్‌జీ ప్రోడక్ట్స్ మేళా, స్ట్రీట్‌ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు ప్రకటించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలు తయారు చేసిన పిండివంటలు, పచ్చళ్లు, చిరుతిండ్లు, మిలెట్స్, ఆర్గానిక్స్ ప్రోడక్ట్స్, అల్లికలు, చేతివృత్తుల వస్తువులు, బ్యాగ్‌లు, బ్యాంగిల్స్ తదితర వస్తువులను విక్రయించనున్నారు.

అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న సీఐటీయూ, సీపీఎం నేతలు

మల్లాపూర్: కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వీఎస్.అచ్యుతానందన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడ్చల్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు గణేష్ అన్నారు. మంగళవారం నాచారంలో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. బాలరాజ్, నరేష్, నరసింహ, అంజయ్య, రాము, శేఖర్, కృష్ణ, అంజయ్య, ఎల్లేష్, చిన్న, మల్లేష్ తదితరులున్నారు.

కాప్రా: కేరళ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక


కమలానగర్ సీపీఎం కార్యాలయంలో..

స్థానాన్ని సంపాదించుకున్న ఆ రాష్ట్ర మాజీ సీఎం అచ్యుతానందన్ మృతిపై సీపీఎం నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం కమలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో సంతాప సభలో అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అచ్యుతానందన్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. పాలడుగు భాస్కర్, సత్యం, రాజశేఖర్, శారద, రుక్కయ్య, శోభ, హరిప్రసాద్, శ్రీనివాసులు, అశోక్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బోనాల జాతర

అర్ధరాత్రి దాకా కొనసాగిన ఊరేగింపులు

రామంతాపూర్ : ఉప్పల్ సర్కిల్‌లోని వివిధ ప్రాంతాల్లో పలహారం బండి ఊరేగింపులు, పోతరాజుల విన్యాసాలు, భవిష్యవాణి, రంగం వంటి కార్యక్రమాలు సోమవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. రామంతాపూర్ భరత్‌నగర్‌లో సర్వరాజుయాదవ్ చిన్నాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, త్రినాథరావు, గద్దం రవికుమార్, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

◆ ఓల్డ్ రామంతాపూర్‌లో వల్లభ్ శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నెహ్రూనగర్‌లో మిట్టు అఖిల్ తదితరులు నిర్వహించిన ఊరేగింపులో కార్పొరేటర్ శ్రీవాణి హాజరయ్యారు.


పలహారం బండి ఊరేగింపులో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

రంగం భవిష్యవాణి

వెంకట్‌రెడ్డినగర్‌లోని త్రిశక్తి పోచమ్మ ఆలయం వద్ద ప్రతిఏటా భవిష్యవాణి వినిపించే పోచమ్మ తల్లి ఉపాసకుడు విజయ్‌కుమార్ పచ్చికుండపై నిల్చొని రంగం భవిష్యవాణి వినిపించారు. ఆలయ ప్రతినిధులు గడ్డం సాయికిరణ్, మహాదేవభట్ల లక్ష్మణ్ ప్రసాద్‌శర్మ, హనుమంతరావు పాల్గొన్నారు.


రంగం భవిష్యవాణి వినిపిస్తున్న విజయ్‌కుమార్

యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆనంద్‌యాదవ్ నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కార్పొరేటర్ శ్రీవాణి, బీజేపీ సీనియర్ నేత వల్లభ జగన్‌యాదవ్, నరసింహ, సంతోష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి


జెడ్సీకి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ ఎస్ఎఫ్‌సీ రైల్వే ఓవర్‌బిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌కు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. వెంకటరమణకాలనీ, ఓల్డ్ మల్లాపూర్, బ్రహ్మపురికాలనీ, బాబానగర్ కాలనీ, నాచారం బాబానగర్ పార్ట్ సీసీరోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై జెడ్సీ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత సాయిజెనోఖర్ తదితరులున్నారు.

నియోజకవర్గానికి నిధులు కేటాయించండి

ఉప్పల్: నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కలిసి స్థానిక సమస్యలను వివరించారు. చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ సమస్యలను వివరించారు. యాదగిరి రేషన్‌షాప్ ఎదురు వీధిలో వర్షపు నీటి కాల్వల మరమ్మత్తులు, సీసీరోడ్ల నిర్మాణం, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనగర్‌కాలనీ, ధర్మపురి కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలో స్ట్రామ్‌వాటర్ డ్రెయిన్‌ల నిర్మాణం, సీసీరోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు లేవని వాటి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జెడ్సీ త్వరలో నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

రైతు సంఘం ప్లాట్ల యజమానులతో సమావేశం

రామంతాపూర్ : ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, రజితాపరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ రైతు సంఘం ప్లాట్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో ఉన్న సమస్యలను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా.. రూ.30 కోట్ల నిధులను కేటాయించారని పేర్కొన్నారు. జెడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ.. లేఅవుట్‌లో పారిశుద్ధ్యం, సమస్యకు సత్వర చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ అశోక్‌రెడ్డి, డీఈ వెన్నెల్‌గౌడ్,


సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

హరికృష్ణ, రాజ్‌కుమార్, రైతు సంఘం నేతలు నరసింహారెడ్డి, మేకల హనుమంత్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కవి దాశరథికి ఘన నివాళి




ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు

కాప్రా: కవి దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కృష్ణమాచార్యులు ప్రత్యక్షంగా పాల్గొని నిర్బంధాలను ఎదురించారన్నారు. వారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుకు నడిపించడంలో తన కవితలు, కథలు, సాహిత్య వికాసంతో ముందుకు నడిచి పోరాడిన మహనీయుడిగా తెలుగునాట వెలుగొందారని చెప్పారు. యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యానికి మూలస్తంభం..

అల్వాల్: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ.. దాశరథి కృష్ణమాచార్య కవిత్వం సామాజిక చైతన్యానికి మూలస్తంభంగా నిలిచిందన్నారు. ఆయన జీవితం ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాశాల తెలుగు విభాగాన్ని అభినందించారు. అనంతరం తెలుగు విభాగాధిపతి శైలజ దాశరథి కవిత్వం, కొన్ని కవితలను వివరించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ శోభన్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.అడవి రాజు, అకడమిక్ కో–ఆర్డినేటర్ గుణాకర్, రాజేష్‌కుమార్, డాక్టర్ జగన్, వెంకట్‌రెడ్డి, వినోద్, మల్లిక, అహల్య, ప్రదీప్, యాదగిరి, హరిత, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కాప్రా: డివిజన్‌లో పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో అభివృద్ధి పనులకు సమతుల్యంగా నిధులు కేటాయించడంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజినీర్ బాలకృష్ణ, అసిసెంట్ ఇంజినీర్ సూరజ్, ఇతర సిబ్బంది స్థానిక నేతలు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


రాజుయాదవ్ (ఫైల్)

ఉప్పల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ రామంతాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ రామంతాపూర్ ప్రాంతానికి చెందిన అల్లాడి రాజుయాదవ్ (50) వృత్తిరీత్యా పాల వ్యాపారి. కాగా మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్ చేద్దామని రామంతాపూర్ రోడ్డు పైకి వచ్చాడు. విశాల్ మార్కెట్ దాటి అమ్మవారి గుడి వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

బోడుప్పల్: 15వ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మి కాలనీలో మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ మంగళవారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యపై వాటర్‌బోర్డు డీజీఎం నిర్మలకు వినతిపత్రం అందజేశారు. మహాలక్ష్మి కాలనీ అధ్యక్షులు రూపని విష్ణు, కాలనీవాసులు జయశంకర్, లక్ష్మణ్, రాజు, రాజమౌళి పాల్గొన్నారు.